గజ్వేల్‌లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్‌లోని భరత్‌నగర్‌లో దసరా వేడుకల్లో పాల్గొన్న గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



ధూళిమిట్ట దసరా వేడుకల్లో గ్రామస్తులు

హుస్నాబాద్ : దసరా సందర్భంగా దుర్గామాత పూజా కార్యక్రమంలో కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు

సిద్దిపేట కమాన్ : కోటి లింగేశ్వరాలయంలో జమ్మి పూజ చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్‌లో రావణ దహనం

సిద్దిపేట : రంగదాంపల్లిలో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

హుస్నాబాద్‌లోని శివాలయం ఆవరణలో జరిగిన శమీపూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

ఘనంగా దసరా వేడుకలు

సిద్దిపేట జిల్లావ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగాజరిగాయి. శనివారం ఆయాగ్రామాలకు చెందిన ప్రజలు ఉదయమే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ నూతన వస్త్రాలు ధరించి గ్రామచావిడి వద్దకు చేరుకొని డప్పుచప్పుళ్లతో గ్రామ సమీపాన ఉన్న జమ్మిచెట్టు వద్దకు వెళ్లి అక్కడ వేదబ్రహ్మనులచేత పూజలు నిర్వహించిన జమ్మి ఆకు కోసం పోటీపడ్డారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్13

గజ్వేల్ : ప్రజ్ఞాపూర్‌లో జమ్మి చెట్టు వద్ద ప్రజలు

మల్లన్న ఆలయంలో జమ్మి పూజ చేస్తున్న అర్చకులు పాల్గొన్న ఈవో తదితరులు



కొమురవెల్లి : గురువన్నపేటలో దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి పొన్నం

రుణ మాఫీని వెంటనే అమలు చేయాలి

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చుక్కారాములు

సమావేశంలో మాట్లాడుతున్న చుక్కారాములు

సిద్దిపేట,అక్టోబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రూణమాపీని వెంటనే రైతులందరికీ వర్తింపజేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలో జిల్లా కార్యవర్గ సమావేశం కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో పా ల్గొన్న రాములు మాట్లాడుతూ రైతు బరోసా పేరిట ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఏడాది గడిచినా ఇప్పటికీ ఇవ్వపోవడం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హమీలను ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మాల్లా రెడ్డి, శశిధర్, ఎల్లయ్య, సత్తిరెడ్డి, భాస్కర్, కృష్ణరెడ్డి, వెంకట్ మహో, రవికమార్, శ్రీనివాస్, శారద, నవీన,శిరీష, రవీందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న జడ్జి

మల్లన్నను దర్శించుకున్న మంథని జడ్జి స్వాతి

చేర్యాల, అక్టోబర్ 13 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని శనివారం మంథని కోర్టు న్యాయమూర్తి మొగుళ్ల స్వాతి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయవర్గాలు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఆలయంలో జడ్జి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన వివాదం

బెజ్జంకి, అక్టోబర్ 13 : అంబేద్కర్ విగ్రహాన్ని తన్ని, మెడలోని దండను చించి అవమాన పరిచిన సంఘటన మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులు సంఘటనకు పాల్పడిన రెడ్డి కులానికి చెందిన వ్యక్తిని గ్రామపంచాయతీ వద్దకు గ్రామపెద్దలతో పిలిపించి మాట్లాడగా ఆ వ్యక్తి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేశారు. విగ్రహానికి క్షేమపణ చెప్పాలని అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేయగా, సదరు వ్యక్తి క్షేమపణ చేపేందుకు నిరాకరించాడు. దీంతో నాయకులు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీనివాస్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐ శంకర్‌రావు సదరు వ్యక్తిని పలిపించి మాట్లాడగా, విగ్రహానికి మళ్లీ పాలాభిషేకం చేసి, పూలదండ వేసి, క్షేమపణ చెప్పడంతో వివాదం సద్దుమనిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో విగ్రహం వద్ద రాగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నా రు. ఇట్టి సంఘటను దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

దుబ్బాక : పోతారంలో దసరా వేడుకల్లో చిన్నారులతో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి దంపతులు

ఎమ్మెల్యే కరాచాలనం

వర్గల్ : నెంటూర్ అలయ్‌బలయ్‌లో పాల్గొన్న మాజీ ఎంపీపీ నిమ్మరంగారెడ్డి

మర్కూక్ : కాశిరెడ్డిపల్లిలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య

అక్కన్నపేట: మండల కేంద్రంలో జమ్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

కొండపాక(కుకునూరుపల్లి) : ప్రత్యేక ఆలంకరణలో మర్పడగ విజయదుర్గామాత

ఘనంగా అమ్మవారికి పూజలు

సిద్దిపేట టౌన్: సిద్దిపేట మార్కండేయ ఆలయంలో నటుడు నందను సన్మానిస్తున్న నిర్వాహకులు



బెజ్జంకి : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బెజ్జంకి మండల నాయకులు

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 13 : పేదప్రజల ఆకలిపేగుల అర్థనాథం ఢిల్లీ ప్రొఫెసర్ సాయిబాబాకు ఆదివారం హుస్నాబాద్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ముక్కెర సంపత్ కుమార్, మేకల వీరన్నయాదవ్, కొయ్యడ కొమురయ్య, గాదెపాక రవీందర్, మారపల్లి సుధాకర్, బత్తుల చంద్రమౌళి, గడిపె మల్లేశ్, అయిలేని సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య, కాథాసు నగేశ్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, అక్టోబర్ 13: దళిత ఆదివాసి పీడిత ప్రజలహక్కుల కోసం పోరాడిన ప్రొఫెసర్ సాయిబాబా ఆకాల మరణం పట్ల గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో సాయిబాబా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం ఖాయం

తొగుట, అక్టోబర్ 13 : తెలంగాణ ప్రధాత, అభివృద్ధి విధాత కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం రావడం ఖాయమని మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. దసరా సందర్భంగా మండలంలోని వెంకట్‌రావుపేటలోని తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు బీఆర్ఎస్ పార్టీ గద్దెను రంగులతో అలంకరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు బండారు స్వామిగౌడ్, పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, శ్రీనివాస్, బీమరి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రావుపేటలో పాల్గొన్న మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

బీఆర్ఎస్ అధినేతను కలిసిన నేతలు

గజ్వేల్ : ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్‌ను కలిసిన నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్ : ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్‌ను కలిసిన ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి

గజ్వేల్ : సిద్దిపేటలో మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ : కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర యువజన విభాగం నాయకుడు జుబేర్‌పాషా

మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నిక

చేర్యాల, అక్టోబర్ 13 : మండలంలోని చుంచనకోట మున్నూరుకాపు యువజన సంఘం ఎన్నిక ఆదివారం జరిగింది. మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడిగా కుంట జగన్, ఉపాధ్యక్షుడిగా ఆది శ్రీనివాస్, యేషబోయిని నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కుంట బాబు, కోశాధికారిగా ఆది సిద్ధేశ్వర్, ప్రచార కార్యదర్శిగా యేషబోయిన మహేశ్, గౌరవ అధ్యక్షుడిగా కుంట సత్యనారాయణ, యేషబోయిని రవి, మన్నే రాజు, మన్నే భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ యువజన సంఘం నాయకులు ఎదుర్కోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎమ్మెల్యేను కలిసి బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, అక్టోబర్ 13 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదివారం ఆయన స్వగ్రామైన షోడషిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు చేర్యాల ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం చేర్యాల ప్రాంత ఇన్‌చార్జి శివగారి అంజయ్య, నాయకుడు ఎర్రోళ్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

కరెంటు షాక్‌తో బాలిక మృతి

అక్కన్నపేట, అక్టోబర్ 13 : మండలంలోని పోతారం(జే) గ్రామానికి చెందిన శిక కీర్తన్య(8) కరెంటు షాక్‌తో మృతి చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శిక తిరుపతి, మౌనికల కుమార్తె కీర్తన్య హుస్నాబాద్‌లోని ఓ ప్రైవేటు మూడో తరగతి చదువుతుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమాత నిమజ్జన కార్యక్రమాన్ని చూసేందుకు కీర్తన్య అక్కడికి వెళ్లింది. దుర్గమాత నిమ్జనం కోసం డీజే ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కీర్తన్య డీజే వద్ద తేలి ఉన్న కరెంటు వైర్‌ను గమనించక కాలి వేసింది. దీంతో కరెంటు షాక్‌కు గురై అక్కడిక్కడే మృతిచెందింది. దీంతో పోతారం(జే)లో పండుగ పూట విషాదం నెలకొంది. పోస్టుమార్టం నిమిత్తం బాలిక మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.

నేడు తొగుటలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొగుట, అక్టోబర్ 13 : ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తొగుటలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు.